


# తోడు

కృష్ణజయంతి

"ఏమిటింత ఆలస్యం? ఎందుకు లేటయింది?"

అప్పటివరకూ ఎంతో సహనంతో ఉన్న నా నిగ్రహం తను రాగానే అసహనంగా మారింది.

ఆమె వెంటనే ఏమీ మాట్లాడలేదు. మౌనంగా వచ్చి తను ఎప్పుడూ కూర్చునే మంటపం మెట్టు మీద కూర్చుంది.

అది నాలోని అసహనాన్ని మరింత పెంచింది.

ఆమె ప్రక్కనే కూర్చుంటూ మళ్లీ అడిగాను

"నువ్విలా ఆలస్యంగా రావడం, మౌనంగా ఉండటం నేను సహించలేనని నీకు తెలుసు. అయినా ఈ రోజెందుకిలా చేశావ్...? గంటన్నర లేటు..., గుడి మూసే వేళ కూడా అయింది. వెళ్లిపోదామని బయల్దేరుతున్నాను తెలుసా...?" నాకు తెలీకుండానే నాలో కోపం హెచ్చింది.

ఉన్నట్టుండి ఆమె హఠాత్తుగా అరచినట్లుగా అంది.

"వెళ్లిపోండి. ఈరోజు నేను మీ కోసం రాలేదు...నిజంగానే కాసేపు ఆ దేవుడ్ని చూస్తూ మనశ్శాంతిని పొందుదామని వచ్చాను. నన్ను డిస్టర్బ్ చేయకుండా వెళ్ళిపోండి."

నిర్ఘాంతపోయాను.

"భవానీ...నువ్వేనా మాట్లాడేది?" నమ్మలేనట్లుగా ప్రశ్నించాను.

ఆమె బదులివ్వకుండా తల తిప్పి గర్భగుడిలోని దేవుడి విగ్రహం వైపు చూడసాగింది.

ఏం జరిగిందో తెలీక నా మెదడు స్తబ్దుగా అయిపోయింది.

ఆమె చెప్పసాగింది.

"రాత్రి...సుమతి కొడుక్కి చలి జ్వరం వచ్చింది. డాక్టర్ని పిలిపించి ఇంజక్షన్, మందులూ ఇప్పించారు. కొద్దిసేపయ్యాక వాడికి చలి తగ్గి ఊపిరాడక లేచి ఏడద్వం మొదలుపెట్టాడు. సుమతి వచ్చి కాసేపు విసనకర్రతో వాడికి విసిరి, నిద్ర ఆపుకోలేక ఆ పని నాకప్పగించి వెళ్లి పడుకుంది. మీకు తెల్సుగా...మా ఇంట్లో ఫ్యాన్ లేదన్న సంగతి...రాత్రంతా నిద్రలేదు...చేతులు బాగా పట్టేశాయి. తెల్లారి మళ్ళీ రెండు తొట్టెల నిండా నీళ్ళు మోయించింది...నా బాధెవరికి చెప్పుకోను? వెంటనే మీ దగ్గరికి రావాలనిపించింది. కానీ మీరు మాత్రం ఏం చేస్తారు? ఎవరి పని వాళ్ళు చేసుకుంటే తప్పేం ఉందంటూ నన్నే మందలిస్తారు..రోజూ నాలుగింటికల్లా వచ్చేదాన్ని ఈ రోజింత ఆలస్యమైందంటే...కారణం హాస్పిటల్ కెళ్ళి పడుకొని నిద్రపోవడమే...!"

"ఏమిటీ...?" ఈసారి తెల్లబోయాను.

"మీకాశ్చర్యంగానే అనిపిస్తుంది. కానీ నాకలాగేం అనిపించలేదు. నిద్ర లేక కళ్లు మంటలు పుట్టి నీళ్లు కారుతున్నాయి. కాళ్ళు పీక్కుపోతున్నాయి. కనీసం ఒక్క గంటయినా పడుకుంటానని అడిగే ధైర్యం సుమతి దగ్గర నాకు లేదు....చెప్పాను కదా...ఒక్క సెకను కూడా తను నన్ను ఖాళీగా కూర్చోనివ్వదు. అందుకే హాస్పిటల్ కెళ్తున్నానని చెప్పి వెళ్లేను. అక్కడ నాలాంటివాళ్లే గాక ఇంకా కొందరు అనాథలూ, దేశదిమ్మరులూ వరండాలో, చెట్ల క్రిందా, బెంచీల మీద పడుకొని హాయిగా నిద్రపోతుంటారు. ఎవరూ పట్టించుకోరూ. ఆ ధైర్యంతోనే వెళ్ళి వరండాలో పడుకున్నాను. ఒళ్లు తెలీని నిద్ర పట్టేసింది. లేచేసరికి టైం దాటిపోయింది. మీరు ఎదురు చూస్తుంటారని గుర్తొచ్చి గబగబా నడిచి వచ్చాను."

."నడిచొచ్చావా? అంత దూరం నుంచీ...?" కమ్ముకోబోతున్న ఆర్ద్రత నాలోంచి బాధగా వ్యక్తమైంది.

గవర్నమెంట్ హాస్పిటల్ నుంచి గుడి సుమారు రెండు కిలోమీటర్ల దూరం ఉంటుంది.

అక్కడ్నించి రెండు రూపాయల చార్జీతో వస్తుందామె రోజూ.

"దాచుకున్న రెండు రూపాయిలు...నిద్రపోతుంటే ఎవరో కొంగుముడి విప్పదీసి దొంగిలించుకుపోయారు."

చలించిపోయాను.

"క్షమించు భవానీ! నీ పరిస్థితి తెలీక అనవసరంగా కోప్పడ్డాను. అసలు నువ్వొస్తావో, రావోనన్న దిగులు నాకు తెలీకుండానే నన్ను కలవరపెడ్తోంటే...క్షణ క్షణానికీ టెన్షన్ పెరిగిపోయి.. చివరికి నిన్ను చూడగానే అప్పటివరకూ నాలో ఉన్న అసహనాన్ని నీపైన కోపంగా ప్రదర్శించాను...అంతే!" అన్నాను ఆర్తిగా.

అది వినగానే ఆమె హృదయంలో కదిలిన అనురాగం ఉప్పెనయి కళ్లల్లోకి చేరిందేమో...నా వైపు చూస్తూ అదే భావంతో అడిగింది.

"ఎందుకు నామీద మీకింతటి అభిమానం?"

బదులుగా నా చూపుల్ని శూన్యంలోకి సారించాను.

"నీకు తెలీదు భవానీ...నాకు అందరూ ఉన్నా ఇన్నాళ్లుగా ఒంటరిగా, ఇంట్లో వాళ్ల అపనిందలు, అవమానాలతో ఆత్మాభిమానాన్ని చంపుకుంటూ గడుపుతున్న నాకు...అనుకోకుండా ఈ గుడిలో జరిగిన నీ పరిచయం, దొరికిన నీ సాన్నిధ్యం నాకో కొత్త మజిలీని చూపింది. ఏదో తపన...అందులో అపవిత్రత లేదు, వాంఛ లేదు...అలసిపోయిన నా మనసుకి నీ స్నేహం ఓ ఊరటలాగా అనిపించింది. నీలో నాకు ఒకలాంటి నిశ్చింత లభిస్తోంది. నా ఆరాటం మానసికమైనది...అది ఈ ప్రపంచానికి అర్థం కాదు...సమాజపు కట్టుబాట్లను నేను పట్టించుకోను. నాకు నువ్వు కావాలి...నీకు నా తోడు కావాలి. ఇద్దరికీ ఇద్దరి అవసరం ఉంది...చి..వ..రి..దా..కా..!" ఏదో ధ్యానంలోంచి వెలువడ్తున్నట్లుగా ఉన్నాయి నా మాటలు.

"నాకూ మీరు కావాలి...కానీ, అది సాధ్యమా?" అస్పష్టంగా అంది భవానీ.

"ఎందుకు సాధ్యం కాదు? నీకోసం ఏదైనా వదులుకోవడానికి సిద్ధంగా ఉన్నాను నేను." స్థిరత్వం ధ్వనించింది నా స్వరంలో.

ఆ స్థిరత్వం ఆమెకి కొండంత ధైర్యాన్నిచ్చిందనడానికి సూచనగా తేలికగా నిట్టూర్పు విడిచిందామె.

"నాకు మీ మీద నమ్మకం ఉంది. అందుకే దేవుడి గుళ్లో మీ దైవత్వాన్ని ఆస్వాదిస్తూ...ఇంటికె

## నాకు పెళ్లే వద్దు!



అందాల లోలో-కరిష్మాకపూర్. గతంలో స్మాల్ బీ అభిషేక్‌బచ్చన్‌తో చెట్టపట్టాలు వేసుకుతిరిగిన కరిష్మ, తనకసలు పెళ్లే వద్దు పొమ్మందట. అభీ సోదరి శ్వేత పెళ్లి నుంచీ, అభీ తొలిచిత్రం 'రిఫ్యూజీ' దాకా ఇద్దరూ చాలా చనువుగా వుండేవారు. ఆ చిత్రం తాలూకు మ్యూజిక్ రిలీజ్ పార్టీలో కూడా ఆనందంగా కలిసి తిరిగారు. 'రిఫ్యూజీ' ఫ్లాప్ కాగానే అతనితో పెళ్లొద్దని నిర్ణయించుకుందట. అతన్ని పెళ్లాడాలంటే ఎక్స్‌పోజ్ చేసే బట్టలు వేసుకోకూడదని బచ్చన్ కుటుంబీకులంటే, పూర్తిగా సల్వార్ కమీజులూ, చీరలూ కట్టుకు తిరిగింది కరిష్మ. కానీ ఒక అవార్డు ఫంక్షన్‌లో, ఏమైందో ఏమో కానీ, కరిష్మ, జయాబచ్చన్, అభిషేక్‌ల కంటబడేలా, తన ఇష్టం వచ్చినట్లు వీపు భాగం పూర్తిగా కనిపించేలా డ్రెస్సులేసుకుందిట. అది చూసిన జయాబచ్చన్, కరిష్మకు తమ వంశానికి కోడలు కావడం ఇష్టం లేనట్లుగా అనిపిస్తున్నదని కొడుక్కు కచ్చితంగా చెప్పేసిందట. దాంతో తిక్కరేగిపోయిన అభీ, చాలా రెస్ట్‌లెస్‌గా తయారయ్యాట్ట. ఆ అసహనమంతా తన మీద ప్రదర్శించేసరికి విసిగిపోయిన లోలో, ఇక అతన్ని తన పతిదేవుడుగా స్వీకరించేందుకు తన అనంగీకారం తెలిపిందిట. ఇంతా జరిగినా, అభిషేక్, కరిష్మ-ఇద్దరూ కూడా ప్రస్తుతం స్విట్జర్లాండ్‌లో ధర్మేశ్‌దర్శన్ దర్శకత్వం వహిస్తున్న 'హాఁ, మైఁ నే ప్యార్ కియా' (అవును, నేను ప్రేమలో పడ్డాను-అని అర్థం) చిత్రంలో కలిసే నటిస్తున్నారట. దేని దారి దాందేనేమిటి చెప్మా?

ఎస్.

ల్లాక ఆ అనుభూతితోనే నిశ్చింతగా ఉండగల్గుతున్నాను" అంది.

"మనలాంటి వాళ్ల నమ్మకాన్ని నిలబెట్టే వ్యక్తిత్వం అందరిలోనూ ఎందుకుండదు? స్వార్థం, ద్వేషం, కుతంత్రాలు, మరణాలు..ఇవన్నీ ఎందుకిలా రాజ్యమేలుతున్నాయి.? అన్నీ తెలిసి కూడా అందులోనే ఎలా నవ్వుతూ ఉండగలరో నా కర్థం కాదు..."

నా మాటలు వింటూ నా వైపే చూస్తోంది భవాని.

దూరంగా ఆకాశంలో సాయంసంధ్యలోని వసుపుదనం క్రిందికి పరచుకుంటూ వచ్చి భవాని శిరస్సుని అభిషేకిస్తోంది.

అప్రయత్నంగా నాచూపులు ఆమె ఫాలభాగం మీద నిలిచిపోయాయి.

000

"ఏమిటీ...రోజూ గుడి దగ్గర ఎవతినో కల్సుకోవడానికి వెళ్తున్నావట?...ఏంటి కథ...?" ప్రసాద్ కంఠంలోని కర్కశత్వం నా వ్యక్తిత్వాన్ని నిలదీస్తున్నట్టుగా అన్పిస్తుంటే చివ్వున తల తిప్పి చూశాను.

"ప్రేమాయణమా...?" వెటకారంగా అన్నాడీసారి.

"వదాలు దొరకని బంధాలకి ఒక్కొక్కరు ఒక్కో అసహ్య సంబంధాన్ని అంటగట్టడం మామూలే కదా?" శాంతంగానే అన్నాను.

"ఓహో...సమర్థించుకోవడం ఒకటీ...!" మళ్ళీ ఎగతాళిగా అన్నాడు.

"నీ ఇష్టం...నువ్వేమనుకున్నా సరే!" అన్నాను సంయమనంగా.

"ఇంతకీ ఎవర్తదీ?"

"సంస్కారం నేర్చుకుని వుంటే ఈ ప్రశ్న ఇలా అడిగేవాడివి కాదు." కోపాన్ని అణచుకుంటూ అన్నాను.



"నీ వితండవాదం వినే ఓపికా, తీరికా నాకు లేవు. ఇప్పటికే చుట్టు ప్రక్కల వాళ్లు నానా రకాలుగా అనుకొంటున్నారు. రేపట్నుంచి నువ్వు ఇంట్లోంచి బైటకి కదలటానికి వీల్లేదు..." ఆజ్ఞాపిస్తున్నట్టుగా అన్నాడు.

"నీ ప్రవర్తన మార్చుకోకపోతే శాసించడమే కాదు...శిక్షలు కూడా వేయాల్సివస్తుంది"

"అంత ధైర్యం ఎప్పుడొచ్చింది నీకు?"

"ధైర్యం అనేది సందర్భాల్ని బట్టి వస్తుంది. నీ విషయంలో ఇది పరువు, మర్యాదలకి సంబంధించినది...సమాజంలో కలసి బ్రతుకుతున్నాం కాబట్టి అది విధించిన కట్టుబాట్లని గౌరవించాల్సిన బాధ్యత అందరికీ ఉంది. అది నా చేత చెప్పించుకునే స్థితికి దిగజారావు. సిగ్గనిపించడం లేదూ?"

"నేనేమిటో నాకు తెలుసు. ఒకరి చేత చెప్పించుకోవాల్సిన అగత్యం నాకు పట్టలేదు. నా మానాన నన్నొదిలేస్తే సంతోషిస్తాను..."

"ఎదుటివార్ని బాధపెడ్తూ నువ్వు సంతోషవడడంలో అర్థం లేదు" విసురుగా అన్నాడు ప్రసాదు.

"నీ దృష్టిలో బాధ ఉమ్మడిది, సంతోషం ఒక్కరిది కావచ్చు. కానీ నేనొప్పుకోను. సంతోషం ఒకరితో మొదలైనపుడు అతని చుట్టుప్రక్కన వాళ్లక్కూడా అందే ఔషధం అది" నేనేదో చెప్పబోయాను.

అంతలో...లోపల్నుంచి ప్రసాద్ భార్య దూసుకొచ్చింది.

"ప్రక్కింటి అనసూయ అంటే ఆలిండియా రేడియోలాంటిది. అలాంటి దాని నోట్లో ఈయన గారి నిర్వాకం పడిందంటే విశేషం కాదూ మరి! హవ్వ...ఆవిడ అనే మాటలు వినలేక సిగ్గుతో చచ్చిపోతున్నాను...ఇదిగో...ఈ విషయం తేలేదాకా వదిలిపెట్టేది లేదూ. అసలు ఆ గుడికొచ్చే ఆ మహా తల్లెవరో...! ఈయనంటే మగాడు...అది ఆడది...దానికేమొచ్చింది మాయరోగం...? ఆ ఇంట్లోవాళ్లసలు మనుషులేనా? చూస్తూ ఎలా ఊరుకుంటున్నారో...! వెళ్ళి తాడో, పేడో తేల్చండి...దాని కులమేంటో...గోత్రమేంటో...!"

"తెలుసుకొని ఏం చేద్దాం?" ప్రసాద్ అడ్డుకున్నాడు మధ్యలో.

"చేయడానికేముందీ...పెళ్ళి తప్ప!!" వ్యంగ్యంగా అంది.

"పెళ్ళా...?" విరగబడి నవ్వసాగాడు ప్రసాద్.

వినలేకపోయాను.

"ఛీ..." విసురుగా నా గదిలోకి వచ్చేసాను.

000

"అసలేం జరిగింది? చెప్పు భవానీ..." నాలుగోసారి అడిగాను.

అయినా ఏడుపు మానలేదామె.

నాకర్థం కాలేదు.

ఆరోజు మామూలుగా నాలుగింటికి గుడికొచ్చిన భవాని నన్ను చూడగానే బావురమని ఏడ్చేసింది.

కంగారుపడ్డాను.

"ఏమైంది? ఇంట్లో వాళ్ళేమైనా తిట్టారా?" అనడిగాను.

చెప్పలేదు.

ఎన్నిసార్లడిగినా ప్రయోజనం లేకపోవడంతో ఆమె ఏడుస్తున్నంతసేపూ అట్టే చూస్తూండిపోయాను.

ఏడ్చీ ఏడ్చీ అలసిపోయి ఆపింది.

"ఇప్పుడు చెప్పు" అప్పుడు అడిగాను శాంతంగా.

చెప్పడం మొదలు పెట్టింది.

అది వింటుంటే మా ఇంట్లో జరిగిన గొడవే గుర్తొచ్చింది.

"అసలు రేపట్నుంచి బయటికి కదలవద్దని చెప్పారు" చివరిగా జరిగిన తీర్మానమేమిటో చెప్పింది.

## మళ్లీ దక్షిణాదికే!

'ఏక్ దూజే కే లియే' చిత్రం ('మరో చరిత్ర'కు హిందీ వెర్షన్) గుర్తుంటే దాని హీరోయిన్ రతిఅగ్నిహోత్రి కూడా అందరికీ గుర్తుండేవుంటుంది. 'కుఛ్ ఖట్టీ కుఛ్ మీఠీ, యాదేఁ' చిత్రాల్లో రతి నటించింది, తన సెకెండ్ ఇన్నింగ్స్‌లో. త్వరలోనే దక్షిణాదికి వచ్చేసి అక్కడ చేస్తానంటూంది రతి. మొదట్లో కూడా 'ఏక్ దూజే కే లియే' తరువాత కొన్ని తమిళచిత్రాలు చేసింది. ఇప్పుడూ అలాగే చేయబోతూందట. టబ్బూ, ఐశ్వర్యారాయ్ ఏర్పరచిన ఒరవడిలో దాదాపు అందరూ నడుస్తున్నట్టున్నారు. వీరి అడుగుజాడల్లోనే ఇప్పుడు 'జోశ్' ఫేమ్ ప్రియాగిల్ దక్షిణాదికి వచ్చి, మలయాళచిత్రాల్లో చేయబోతూంది. తమిళ సూపర్ హీరో అజిత్‌తో 'రెడ్' అనే చిత్రంలో చేస్తూంది. వీళ్లక్కూడా రచ్చ గెలిస్తేనే కానీ ఇంట గెలిచే అవకాశాలు రావేమో!

ఎస్.

నవ్వొచ్చింది నాకు.

"మరి...నువ్వేమనుకుంటున్నావ్?" అనడిగాను.

క్షణం పాటు అలాగే చూసింది నన్ను.

"అసలు ఏం చేయాలో, ఏం ఆలోచించాలో కూడా తెలీని అయోమయ స్థితిలో ఉన్నాన్నేను" అంది.

నేనేమీ మాట్లాడలేకపోయాను.

"ఏం చేయాలి...?" తనలో తాను అనుకుంటున్నట్లుగా అంది భవాని.

ఆలోచనలో పడ్డాను. ఏదో ఒకటి చేయక తప్పదు. ఉపేక్షిస్తే లాభం లేదు.

"భవానీ...నేను చెప్పినట్లు చేస్తావా?" అడిగాడు.

"ఏమిటి?" ప్రశ్నార్థకంగా చూసింది.

చెప్పాను.

అది వినగానే ఆమె ముఖంలో రంగులు మారాయి.

"అది...తప్పు కదూ...?" అనడిగింది ఒకింత ఆందోళనగా.

"ఇంతకంటే మరో మార్గం లేదు..."

"కానీ..." ఏదో చెప్పబోయింది.

"ఇక నీ ఇష్టం...!" లేచాను గభాల్న.

ఆమె కూడా లేచింది. "సరే...వస్తాను" అని ఇంటికేసి బయలుదేరింది.

నేను కూడా ఆలోచిస్తూనే ఇంటిదారి పట్టాను.

ఇంటి కెళ్ళగానే మళ్ళీ గొడవ మొదలయింది.

ప్రసాద్ భార్య శాపనార్థాలు పెడుతోంది.

"మీ నిర్వాకం రోజురోజుకీ ఎక్కువవుతోంది. బయట తలెత్తుకు తిరగలేక ఛస్తున్నాం. అసలేమిటి మీ ఉద్దేశ్యం? మేమీ ఊళ్ళో ఉండాలా, పోవాలా?"

"అక్కర్లేదు. రేపట్నుంచి మీకా బాధ లేదు" నిశ్చయంగా అన్నాను.

"ఏమిటి...నువ్వేనా ఆ మాటలంటోంది?" ప్రసాద్ గొంతులో అపనమ్మకం, అపహాస్యం కలగాపులగమైన భావం కనిపించింది.

"అవును, నేను రేపే వెళ్ళిపోతున్నాను"

"ఎక్కడికి...?" అతని భృకుటి ముడిపడింది.

"ఇక వెనక్కి తిరిగిరాని చోటికి...!"

"అంటే...?"

కళ్ళజోడు తీసి తుడుచుకుంటూ చెప్పాను.

"అంటే నువ్వర్థం చేసుకోలేవంటే నేన్నమ్మను. మళ్ళీ ఇంటికి రాను. ఇక ఎప్పుడూ నాకోసం ఎదురుచూడొద్దు..."

"ఏంటీ? లేచిపోతున్నారా?" అన్నాడు వ్యంగ్యంగా.

"నువ్వేమనుకున్నా నాకభ్యంతరం లేదు"

"అయితే...నువ్వు చచ్చావనుకుంటాం"


"మంచిది..." ఇక అక్కడ ఉండకుండా నా గదిలోకి వచ్చేసాను.

ఆ రాత్రంతా ఎడతెగని ఆలోచనలు...!

ఎవరికి ఎవరమో తెలియని నాకు ఇక్కడ, భవానీకి అక్కడ...ఇంట్లో క్షణం కూడా మనశ్శాంతి లేని వేధింపులు, విశ్రాంతి లేని పనులు! అవమానాలూ, తిట్లూ!! వీటిని భరిస్తూ, సహిస్తూ ఇద్దరి మనసులూ బాగా చితికిపోయాయి. ఈ వ్యథలో, ఈ అలసటలో ఇద్దరం మానసికంగా చేరువయ్యాం.

ఒంటరిగా, నిర్లిప్తతతో బ్రతికేసే మా జీవితాలు పరస్పరం దగ్గరై కష్టాలు, కన్నీళ్ళు పంచుకోవటంలో, ఓదార్పు పొందటంలో కొత్త ఊపిరి పోసుకున్నట్లయింది.

సమాజాన్నీ, కట్టుబాట్లనీ ఒకప్పుడు నేనూ నిప్పులా గౌరవించాను. కానీ ఆ గౌరవం నాకేదీ ఇప్పుడు? రవ్వంత మనశ్శాంతినైనా ఇవ్వని ఈ సమాజంతో నాకు పని లేదు.



అందుకే భవానీని తీసుకొని దూరంగా ఏ ప్రశాంత ప్రదేశానికో వెళ్ళిపోవాలని నిశ్చయించుకున్నాను.

సమాజం దీన్ని స్వార్థం అనుకోనీ...నీతి తప్పిన ప్రవర్తన అనుకోనీ!

అలసిపోయాను...వయస్సు జాలానికి బిగిసి అల్లాడిపోతున్నాను.

ఈ అలసట నాకే కాదు. పుట్టిన ప్రతివ్యక్తికీ ఉండేదే! అయితే అందరూ అజ్ఞాత మానసవాసంలో చిక్కుకొన్న దురదృష్టవంతులు! కొందరు మాత్రమే మనశ్శాంతిని సాధించుకునే అదృష్టవంతులు!

శరణం మిథ్య...పయనం పయోధ్య!

ఆదిలో ఒంటరిగా ఉన్న తృష్ణ అంతంలో కూడా వల్మీకంగా మిగిలిపోదు.

ప్రపంచం ఒంటరిగా మొదలు కాలేదు. 'తోడు' తోనే విజయాల్నీ, అపజయాల్నీ చవిచూస్తోంది.

నా గమనం కూడా అంతే!

అలా అనుకోగానే నా హృదయం తేలికయింది.

భర్త చనిపోయిన యాభై ఆరేళ్ళ భవానీకి, అరవైయేళ్ళ నాకు...కొడుకూ, కోడళ్ళ వేధింపులు! వయస్సుడిగిపోయి ప్రశాంతంగా విశ్రాంతి తీసుకోవాల్సిన వయసులో క్షణం కూడా విశ్రాంతి లేని పనులు..., మనశ్శాంతి లేని అవమానాలు! వాటికిక నేటితో ముగింపు పలకబోతున్నాం.

నాకు తెల్సు...మా పయనం ఈ సమాజం దృష్టిలో 'లేచిపోయిన వృద్ధ జంట'గా మిగిలిపోతుందని!

మనసులోనే నవ్వుకున్నాను.

■

## 'నాయక్'తో అనిల్‌కు బ్రేక్...

రావలసివుంది. ఇటీవల అనిల్‌కపూర్ చిత్రాలు నడిచినా, సూపర్‌హిట్లు మాత్రం కాలేదు. అందుకని ఇప్పుడు 'నాయక్' హిట్టయితే అనిల్ మళ్లీ పుంజుకుంటాడు కెరీర్‌పరంగా. "ఓ జర్నలిస్టుకు ఒక్క రోజు ముఖ్యమంత్రి అయ్యే అవకాశం లభిస్తుంది. ఆ పాత్ర నేను చేశానందులో. ఈ చిత్రంలో ఆ పాత్ర చేయటానికి నేను కొంతమంది ముఖ్యమంత్రులను కలిశాను. వారిని పరిశీలించి నా పాత్రను చక్కగా చేశాననే అనుకుంటున్నాను. నటుడికి ప్రతి చిత్రమూ చాలా ముఖ్యమైనదే. నా చిత్రాలన్నిటిలోనూ నేనూ విభిన్నంగా నటించాననే అనుకుంటున్నాను" అంటున్న అనిల్‌కు, రాజకీయాల్లో చేరే ఆసక్తి లేదట. నటుడుగానే తను సంతోషంగా వున్నాడనీ, తను చెప్పదలచిందంతా పాత్రల ద్వారానే వ్యక్తం చేస్తాననీ అంటున్నాడు. చేరినవాళ్లనూ చూస్తున్నాడుగా!

ఎస్.